# రాసాని రచనలు సామాజిక జీవితచిత్రణలు

### "స్వర్ణముఖి కథలు" పుస్తకావిష్కరణలో వక్తలు



**అనంతపురం,జులై06.అక్షర టైమ్స్:–** ప్రముఖ కవి, కథకులు, నవలాకారుడు, నాటకకర్త డా. రాసాని వెంకట్రామయ్య రచనలు సామాజిక జీవిత చిత్రణలని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాసాని రచించిన "స్వర్ణముఖి కథలు" పుస్తకావిష్కరణ సభ సోమవారం పౌర గ్రంథాలయ శాఖ, విమలాశాంతి సాహిత్య, సాంఘిక, సాంస్కృతిక సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సాగింది. జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ సమావేశ మందిరంలో జరిగిన సభకు ప్రముఖ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ విసి ప్రొ. కుసుమకుమారి హాజరై పుస్తకావిష్కరణ చేశారు. ఆత్మీయ అతిథులుగా ప్రముఖ మార్క్సిస్ట్ విమర్శకులు భూమన్, ప్రముఖ రచయిత డాక్టర్ శాంతి నారాయణ హాజరయ్యారు. ప్రముఖ కవి, సాహిత్య విమర్శకులు తూముచర్ల రాజారామ్ విశిష్ట అతిథిగా హాజరై పుస్తక సమీక్ష చేశారు. ఏపీ గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, ప్రముఖ కవి సాహిత్య విమర్శకులు కొత్వాలు అమరేంద్ర ఆప్తవాక్యం పలికారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రాసాని పరిశోధనాత్మకంగా 'ఆదియోధుడు', 'హాలికెల బీడు', 'ముద్ర', 'బతుకాట', 'వలస', 'పరస' 'నరమేధం', 'నేలతీపి', 'తరిగొండ వెంగమాంబ', 'చెంచిత', 'మెరవణి', 'ముల్లు గర్ర', 'నాలుగో నాటకం', 'రక్త చందనం' వంటి అనేక కథలు, నవలలు, నాటకాలు వెలువరించారని చెప్పారు. ద్రవిడ సమాజపు లోతులకు వెళ్లి, పరిశోధనలు చేసి, తెలుగు సాహిత్యానికి గొప్ప నవలలు, , నాటకాలు, కథలను అందించిన రాసాని అభినందనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో జిరసం అధ్యక్షులు కొత్తపల్లి సురేష్, ప్రొ. జి.వి. రమణ, సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు, సెరా కుళ్లాయిస్వామి, డాక్టర్ నానీల నాగేంద్ర, ఈ. కమలాకర్, షహనాజ్, తరిమెల అమరనాథ రెడ్డి, డా. మల్లికార్జున, వంకిరెడ్డి రెడ్డెప్ప రెడ్డి, కమ్మన్న, టివి రెడ్డి, డా. జూటూరి షరీఫ్, షేక్ రియాజుద్దీన్, గుంటి మురళీకృష్ణ భరద్వాజ్, పూజారి ఈరన్న, సోమర రాహుల్ తదితరులు పాల్గొన్నారు.




www.akshratimes.com

తెలుగు దినపత్రిక

అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా


# ఎన్నో ఏళ్ల నాటి కల సాకారం విద్యార్థినిల కళ్లలో ఆనందం

### నసనకోట ఎంజేపీ పాఠాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం
### వచ్చే ఏడాది రాతపరీక్ష ద్వారా అడ్మిషన్లు ఉంటాయన్న సునీత
### బాగా చదివి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచన





**అనంతపురం,జూలై06.అక్షర టైమ్స్:–** కీ శే పరిటాల రవీంద్ర పరితపించిన విధంగా, అత్యంత వెనుకబడిన రామగిరి ప్రాంతంలో విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల కల సాకారమైంది. నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్య ప్రారంభించాలని దశాబ్ద కాలంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రయత్నిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఇక్కడ ఇంటర్మీడియట్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎంపీసీ, బైపీసీ కోర్సులు మంజూరైన సందర్భంగా 10వ తరగతిలో 450మార్కులకు పైగా వచ్చిన విద్యార్థినిలు అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రిజర్వేషన్ ప్రకారం అప్లికేషన్లను పరిశీలించి, ఎంపికైన విద్యార్థినిలకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ముందుగా వాటిని శ్రీ తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత ఉంచి పూజలు చేశారు. అనంతరం కీర్తిశేషులు పరిటాల రవీంద్ర ఆశీస్సులు తీసుకొని కళాశాలలో సీట్లు వచ్చిన వారికి అడ్మిషన్ పత్రాలను అందజేశారు. సీట్లు పొందిన విద్యార్థినిలు బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి ఈ జూనియర్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మొదటి బ్యాచ్ విద్యార్థులుగా మీకు జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. అలాగే మీరు ఈ ఏడాది మంచి ఫలితాలు సాధిస్తే.. మరింత పేరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత వ్రాత పరీక్ష నిర్వహించడానికి సమయం లేకపోవడం వలన ఈ ఏడాది మార్కుల ఆధారంగా అడ్మిషన్లు కల్పించామన్నారు. వచ్చే సంవత్సరం నుంచి వ్రాత పరీక్ష ఆధారంగా రిజర్వేషన్ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో విద్యార్థినిల కోసం జూనియర్ కళాశాల ఉండాలని అప్పట్లో పరిటాల రవీంద్ర పరితపించే వారని.. ఆయన కల ఈ రోజు సాకారమైందన్నారు. ఆయన స్ఫూర్తితోనే ఈ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు. ఇక్కడ ఇంటర్మీడియట్ కళాశాలకు అనుమతి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

### బుక్కరాయసముద్రంలో
# వాహనాల విస్తృత తనిఖీలు





**బుక్కరాయసముద్రం,జూలై 06.అక్షర టైమ్స్:–** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సిఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నూతన ఎస్సై పి.వై. ఆంజనేయులు మరియు కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల వద్ద బైక్, కారు, ఆటోలను ఆపి తనిఖీలు చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి.అందరూ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి ఇన్సూరెన్స్ పత్రాలు వెంట ఉంచుకోవాలి.రోడ్డు భద్రత నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.మద్యం తాగి వాహనం నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం కఠినంగా శిక్షార్హమని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఈ తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆంజనేయులు తెలిపారు.


# దివంగత ముఖ్యమంత్రి డా"వైయస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుదాం

### జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి పిలుపు



**గుంతకల్,జూలై06.అక్షర టైమ్స్:–** ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం నందు గల వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి పిలుపు ,పార్టీ సమన్వయకర్త వై.వెంకటరామ రెడ్డి ఆదేశాల మేరకు మూడు మండలాల్లో న మండల కేంద్రాల్లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు మరియు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగానే పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి మాట్లాడుతూ గుంతకల్లు పట్టణం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం( వైవిఆర్ క్యాంప్ ఆఫీస్) నందు బుధవారం ఉదయం 9:30 గ చేరేకోని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ మున్సిపల్ చైర్పర్సన్లు, వైస్ చైర్పర్సులు వార్డు మాజి కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, గ్రామ మాజీ సర్పంచులు ,మండల నాయకులు ,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందర్నీ ఆహ్వానిస్తున్నాము. అందరు హాజరై తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జింకల రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు యం.డి.ఆర్ ఖలీల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**పెద్దవడుగూరు,జులై06. అక్షర టైమ్స్:–** మండలంలోని దిమ్మగుడి సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకుప్రధానోపాధ్యాయుడు మధుకుమార్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు వినయం, విధేయత, సంస్కారం, మానవతా విలువలను కూడా నేర్పించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విధ్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసు కురావాలని లక్ష్యం నిర్దేశించుకుని బాగా కష్టపడి చదివితే ఏదైనా పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డి నాగరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసి కంచేవేసుకున్న అక్రమణదారులపై తక్షణమే రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి : సీపీఎం నాయకులు



**రాయదుర్గం,జూలై06.అక్షర టైమ్స్:–** రాయదుర్గం మండలం కోంతానపల్లి గ్రామ రెవెన్యూ పరిధి లోని సర్వే నెంబర్ 60 ఏ లో ఉన్న కోండ పోరంబోకు భూమిని దాదాపు 4 ఎకరాల వరకు అక్రమంగా అక్రమించుకుని కంచెను ఏర్పాటు చేసుకున్న ఆ కబ్జా దారులపై రెవెన్యూ అధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యు డు బి. మల్లికార్జున డీమాండ్ చేశారు. పేద ప్రజల అవసరాల కోసం ఉపయోగ పడవలసిన ప్రభుత్వ భూమిని అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇవిధంగా ప్రభుత్వ భూముల ను దర్జాగా కబ్జా చేయటం రాయదుర్గం పట్టణంలో పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలనుండి ప్రభుత్వ భూమిగా ఉన్న ఈ భూమిని ఇంత దర్జాగా కబ్జాచేసుకుని కంచేలను సైతం ఏర్పాటు చేసుకుంటున్నారంటే ప్రభుత్వ భూముల పరిరక్షణ పట్ల రెవెన్యూ అధికారులకు ఎంత మేరకు చిత్తశుద్ధి వుందో స్పష్టంగా కనుబడుతోందని మండిపడ్డారు. సెంటు స్థలం లేని నిరుపేదలు ఎక్కడైన ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే వేంటనే వచ్చి వాటిని తోలగించే రెవెన్యూ అధికారులు మరి ఏకంగా 4ఏకరాల ప్రభుత్వ కోండ పోరంబోకు భూమి ని కబ్జా చేసుకొని కంచేను ఏర్పాటు చేసుకున్న అ కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో సమాధానం చేప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ కొండా పోరంబోకు భూమిని కబ్జా చేసిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారు కబ్జా చేసిన భూమిని రెవెన్యూ అధికారులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ ప్రభుత్వ భూమిలో భూ పోరాటాన్ని చేపట్టి ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలను పంపిణీ చేపట్టందుకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

# నూతన బాధ్యతలు స్వీకరించిన సంక్షేమ శాఖ అధికారి



**రాయదుర్గం,జూలై06.అక్షర టైమ్స్:–** నూతన బాధ్యతలు స్వీకరించిన సంక్షేమ శాఖ డి డి రాజేశ్వరమ్మ కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నెంబర్లు డాక్టర్ వెంకటరమణ చిన్న పెద్దన్న. ముసలయ్య. తిరుపాలు. డాక్టర్ ముత్యాలప్ప .వారు అనంతపురం సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ బాధ్యతలలో భాగంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నివారణ చట్టం పి ఓ ఏ యాక్ట్ స్టాండర్డ్ అమలు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీడర్, బాధితులకు సకాలంలో పరిహారం అందేలా చూడటం మరియు సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరీ మానిటరింగ్ కమిటీ సమర్థవంతమైన అమలుకు మా పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు.కమిటీ సమావేశాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలలో కలిసి పనిచేద్దామని ఆమెకు కమిటీ సభ్యులు తెలిపారు.

# స్వాతంత్ర సమరయోధుడు జగజ్జీవన్ రాశీ వర్ధంతి వేడుకలు



**రాయదుర్గం, జూలై 06. అక్షర టైమ్స్:–** రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సోమవారం నాడు మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్త , స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించాం. ఈ కార్యక్రమంలో పద్మశాలి డైరెక్టర్ పోరాళ్ళా పురుషోత్తం వార్డ్ ఇన్చార్జి పో రాళ్ళ గౌరీ టెంకాయ కొట్టి పూజా చేయగా, పై తోట సిద్దప్ప 22వార్డ్ ఇంచార్జ్ వీ ఆనంద్ , పట్టణ కార్యదర్శి అగ్రహారం కిరణ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం , బడుగు బలహీన వర్గాలకు , బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని,రాయదుర్గం శాసనసభ్యు డు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఎల్లప్పుడూ రాయదుర్గం ప్రజల కోసం , రాయదుర్గం అభివృద్ధి కోసం బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ మల్లెల వెంకటేష్ గారు,రవి,13 వార్డ్ ఇంచార్జ్ నాగరాజు నాయక్ గారు, నాయకుల విజయకుమార్,14 వార్డ్ ఇన్చార్జి అశోక్ నాయకుల రఘు,ఆటో మల్లేష్,17 వార్డ్ విజయ్,తదితరులు పాల్గోన్నారు.

# రేపే వైఎస్ఆర్ 77వ జయంతిని ఘనంగా నిర్వహించుటకు కదలిరండి



**పామిడి, జూలై 06. అక్షర టైమ్స్:–** గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, ఆదేశాలు,వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి సూచనల మేరకు 8వతేదీ బుధవారం మహానేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 77వ జయంతి సందర్భంగా ఉదయం 9:30 కు పామిడి పట్టణంలోని వైయస్సార్ విగ్రహం దగ్గర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కుటుంబీకులు నాయకులు, ఎంపీపీ, జెడ్పిటిసి,ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కో ఆప్షన్ నంబర్లు, విలేజ్ కమిటీ అధ్యక్షులు కార్యవర్గం, బూత్ కన్వీనర్లు, మాజీ డీలర్లు, వాలంటీర్లు, పలు రంగాలలో పదవులు లబ్ధిపొందిన లబ్ధిపొందుతున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులు తదితర వైసీపీ కుటుంబ సభ్యులందరూ విధిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రామకృష్ణ నాయక్, మరియు బువ్వ కన్వీనర్ నీలూరు.హరినాథ్ రెడ్డి పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**రాయదుర్గం,జూలై06.అక్షర టైమ్స్:–** మాజీ ఉప ప్రధాని, గొప్ప సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆయన అనంతపురం సంక్షేమ శాఖ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు సామాజిక న్యాయ బాబూ జీ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఆయన చూపిన మార్గంలో నడవాలని, సమాజంలో కుల, వర్గ వివక్షతను రూపుమాపడానికి అందరూ కృషి చేయాలని బి. వెంకటరమణ పిలుపునిచ్చారు.

# కొత్త చేదుళ్లలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి భూమిపూజ

**రూ.40 లక్షలతో ఆలయ నిర్మాణం: ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**





**బుక్కరాయసముద్రం,జులై 06.అక్షర టైమ్స్:-** బుక్కరాయసముద్రం మండలం కొత్త చేదుళ్ల గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆలయానికి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా భూమిపూజ, శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సింగనమల ఎమ్మెల్యే శ్రీమతి బండారు శ్రావణి శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం కొత్త చేదుళ్లకు గుర్తింపు తెస్తుంది. త్వరలోనే పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

# జిల్లా జనసేన పరశీలకులు అజయ్ కుమార్ కుఘణ సత్కారం



**పామిడి,జూలై06.అక్షర టైమ్స్:-** అనంతపురం పార్లమెంటు జనసేన పార్టీ పరిశీలకులు (అబ్జర్వర్) అజయ్ కుమార్ కు పామిడి మండలం జనసేన పార్టీ నాయకులు ఘనంగా సత్కరించి చారిత్రాత్మకమైన శ్రీభోగేశ్వరస్వామి చిత్రపటాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన భోగేశ్వరస్వామి చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఎందుకంటే రాష్ట్రంలోనే గాక తెలంగాణ, కర్ణాటక లో కూడా శ్రీభోగేశ్వరస్వామి భక్తాదులు ఉండటంతో ఆ ప్రాంతాల నుండి స్వామి దర్శనానికి విశేషంగా వస్తుంటంతో అజయ్ కుమార్ ప్రధాన పురోహితులని, జనసేన పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు మరల అవకాశం కల్పించి కూటమి ప్రభుత్వం 2029లో అధికారంలోకి వస్తే భోగేశ్వరస్వామిని వచ్చి దర్శించుకుంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్,రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్,జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి,గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జి వాసగిరి మణికంఠ, వడ్డే రాము, కత్రిమల సుబ్బు,ఖాజావలి,జమీర్, సూర్య,లక్ష్మణ్ ,రవి,తదితరులు పాల్గొన్నారు.

# పామిడిలో బావసార క్షత్రియ భజన మండలి ఏర్పాటు






**పామిడి,జూలై06.అక్షర టైమ్స్:-** స్థానిక పామిడి పట్టణంలోని భక్తి భావాలతో దైవ కార్యక్రమాలలో నిత్యం పూజలు ఆరాధనలు నిర్వహిస్తూ దైవానుభూతి పొందుతున్న బావసార క్షత్రియులు తామునిర్మించుకున్న దేవాలయాల యందు ప్రతిరోజు పూజలు ఆరాధనలు కీర్తనలు భక్తి పాటలు ఆలాపనలను మూల విరాట్ రుక్మిణి పాండురంగస్వామి విఠోబాలు ఆలకించుటకు భజన మండలి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టికె జగదీష్, ఉపాధ్యక్షుడిగా కే.మురళి సుందర్ రావు, కార్యదర్శిగా టి చంద్రమోహన్ రావు, సహాయ కార్యదర్శిగా పి నరేష్ రావు, కోశాధికారిగా రవి ఎన్నికయ్యారు. వీరు మరాఠీ భాషలో రుక్మిణి పాండురంగ స్వామి మరియు ఇతర దేవతలపై కీర్తనలు అభంగాలు అపూర్వముగా ఆరాధన చేయడంతో వీరిని భజన మండలి ఎంపిక చేయడమైనది. వీరిని కుల కమిటీ పెద్దలు జే శ్రీనివాసరావు, టీటీ నాగభూషణం, రాజేంద్రప్రసాద్ జోజోడే కుమార్, వేణుగోపాలరావు అశోక్ రావు తదితరులు ఘనంగా సన్మానించారు.



# ఇటుకలపల్లి ఎస్సై గా విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

ఇటుకలపల్లి ఎస్సై గా విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ.సత్య సాయి జిల్లా కొత్తచెరువు గ్రామానికి చెందిన విజయ్ కుమార్ శ్రీశైలం,కొలిమిగుండ్ల, సింగనమల ప్రాంతాలలో ఎస్సైగా విధులు నిర్వహించారు.

# పామిడిలో మతిస్థిమితం లేని యువతిని స్వచ్ఛంద బెరేకా అనాధాశ్రమంలో ఆశ్రయం






**పామిడి,జూలై06.అక్షర టైమ్స్:-** పామిడి పట్టణ ప్రాంతంలో గత కొన్ని నెలల నుండి మతిస్థితి లేని యువతి హిందీ భాషలో మాట్లాడుతూ పామిడి ప్రజల మధ్య తిరుగుతున్న ఈ అమ్మాయిని సోమవారం స్థానిక పోలీసులు సహాయముతో బేరేకా ఆశ్రమంకు బాధ్యతగా అప్పగించారు,ఆశ్రమం నిర్వహికులైన అధికారులు ఈఅమ్మాయిని బాధ్యతగా మాఆధీనములో జాగ్రత్తగా చూసుకుంటామని, అవసరమైన వైద్య చికిత్సలు అందిస్తామని అందిస్తామని తెలిపారు. పోలీసుల ఔదార్యంకు మండల ప్రజానీకం అభినందనలు తెలుపుతున్నారు. ఇలాంటివారు ఇంకా ఉన్నారని వారి పట్ల కూడా ఇలాగే మీసహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారు.

# అనంతపురం త్రీ టౌన్ సీఐగా కౌలుట్లయ్య బాధ్యతల స్వీకరణ



**అనంతపురం,జూలై06.అక్షర టైమ్స్:-** అనంతపురం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా కౌలుట్లయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయనను త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు నియమించగా, అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. కౌలుట్లయ్య గతంలో శింగనమల సీఐగా విధులు నిర్వహించి, తన సేవలతో గుర్తింపు పొందారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు ఆయన ప్రాధాన్యం ఇచ్చినట్లు సహచర అధికారులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా కౌలుట్లయ్య మాట్లాడుతూ.. చట్టాన్ని కచ్చితంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, ఏదైనా సమస్యలు ఉంటే నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది నూతన సీఐకి శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

# తాడిపత్రి అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్, పెద్దవడుగూరు సిఐ రామసుబ్బయ్య బదిలీ



**అనంతపురం,జూలై06.అక్షర టైమ్స్:-** జిల్లా క్రైమ్ న్యూస్ రిపోర్టర్ తాడిపత్రి అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న రోహిత్ కుమార్ చౌదరి బదిలీ అయ్యారు. ఇక్కడి నుంచి ఆయనను పల్నాడు జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాడిపత్రిలో తన సేవలందించిన ఆయన, ఇకపై పల్నాడు జిల్లాలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఇదే పరంపరలో పెద్దవడుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) రామసుబ్బయ్య కూడా బదిలీ అయ్యారు. ఈ ఇద్దరు అధికారుల బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులను ఉన్నతాధికారులు అధికారికంగా విడుదల చేశారు.

# ఎస్ఐఆర్ ఫారాలు వెంటనే సమర్పించండి

**ఇప్పటికే 59.76% పూర్తి మిగిలిన ఓటర్లు నిర్లక్ష్యం చేయొద్దు**

**తహసీల్దార్ రవి నాయక్ పిలుపు**



**నల్లచెరువు,జూలై06.అక్షర టైమ్స్:-** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరు తమ ఎన్యూమరేషన్ (ఎస్ఐఆర్) ఫారాన్ని తప్పనిసరిగా సంబంధిత బూత్ లెవల్ అధికారి (బిఎల్ఓ)కు వెంటనే సమర్పించాలని నల్లచెరువు తహసీల్దార్ రవి నాయక్ కోరారు. మండలంలో మొత్తం 25,397 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 15,177 మంది (59.76 శాతం) మాత్రమే తమ ఎస్ఐఆర్ ఫారాలను సమర్పించి డిజిటలైజేషన్ పూర్తి చేసుకున్నారని తెలిపారు. మిగిలిన ఓటర్లు ఇంకా ఫారాలు సమర్పించాల్సి ఉందని, గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని, అవసరమైన సమాచారం పూర్తిగా నమోదు చేసి సంబంధిత బిఎల్ఓ లకు అందజేయాలని చెప్పారు. ఫారాల సమర్పణతో ఓటర్ల జాబితా మరింత కచ్చితత్వంతో రూపొందుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించబడుతుందని వివరించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, దానిని కాపాడుకోవాలంటే ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహసీల్దార్ రవి నాయక్ పిలుపునిచ్చారు. ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కంప్యూటర్ సర్టిఫికెట్ల ప్రధానం: ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి



**ధర్మవరం,జులై06.అక్షర టైమ్స్:-** పట్టణంలోని కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ బేసిక్స్, ఎంఎస్ ఆఫీస్ టూల్స్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను మున్సిపల్ ప్రభాకర్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.,తమా కళాశాలలో జూన్ రెండవ తేదీ నుండి జూలై మూడవ తేదీ వరకు ఒక నెల రోజుల పాటు నిర్వహించిన "కంప్యూటర్ బేసిక్స్ , ఎంఎస్ ఆఫీస్ టూల్స్" శిక్షణా కోర్సును విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని, కంప్యూటర్ నైపుణ్యాలు విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తాయని తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో వినియోగించి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి కో - ఆర్డినేటర్ గా సి ఓబులపతి సమన్వయం కర్తగా వ్యవహరించారు అని తెలిపారు, సహ కో - ఆర్డినేటర్లు గా జి. ధనుంజయ ,జి. మీనా కార్యక్రమ నిర్వహణలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా"ఎస్.చిట్టెమ్మ,డా" బి.త్రివేణి, డా."ఎస్.షమీ ఉల్లా,ఎ కిరణ్ కుమార్, డా బి.గోపాల్ నాయక్, ఎం. భువనేశ్వరి, ఎం. పుష్పావతి, ఎం. సరస్వతి, బి. ఆనంద్ తదితరుల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.కళాశాల యాజమాన్యం భవిష్యత్తులో కూడా ఇలాంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను అనేకం నిర్వహించాలని విద్యార్థులు ఆకాశీక్షించారు. మరిన్ని అవకాశాలు విద్యార్థులకు కల్పించనున్నట్లు వారు తెలిపారు.

# పామిడిలో ఎరువుల దుకాణాలను గుత్తి ఏడిఏ ఆకస్మిక తనిఖీలు





**పామిడి,జూలై06.అక్షర టైమ్స్:-** స్థానిక పావని పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను సోమవారం గుత్తి సబ్ డివిజనల్ ఏ డి ఏ ఎం వెంకటరాముడు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.పామిడి మండలంలోని శ్రీదుర్గ ఫెర్టిలైజర్స్, శ్రీశివసాగర్ ఫెర్టిలైజర్స్,లతోపాటు శ్రీన్యూ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ షాపులను డిఏఓ కార్యాలయం నుండి నుండి వచ్చిన లిస్టు ప్రకారం తనిఖీ చేశారు. గత మూడు సంవత్సరంల ఏప్రిల్ మాసం నుశీడి జూన్ 31 వరకు రసాయనిక ఎరువులు యూరియా, డిఏపి అమ్మకాలు ఎంత జరిగాయి..2026 ఏప్రిల్ నుండి జూన్ 31 వరకు ఎంత అమ్మకాలు జరిగినవని స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. దుర్గ ఫెర్టిలైజర్స్ లో ఫారఝ ఓ లేనందుకు 86,244/- విలువ గల ఎరువులకు, అలాగే శ్రీశివసాగర్ ఫెర్టిలైజర్స్ లో ఫారం ఓ లేనందుకు 9,78,000/- విలువగల ఎరువు లను అమ్మకం నిలుపుదల చేసి సీజ్ చేశారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి విజయకుమార్ ఆయన సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయండి : సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు



**ధర్మవరం,జులై06.అక్షర టైమ్స్:-** జూలై 11వ తేదీన నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ ను పోలీసులు న్యాయవాదులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జ్ అండ్ చైర్మన్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జ్ నందిని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వెంకట హరీష్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణములో ఉదయం న్యాయవాదుల బార్ అసోసియేషన్ కమిటీ, సభ్యులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం పోలీస్ అధికారులు, కోర్టు డివిజన్లోని ఆయా పోలీస్ స్టేషన్లో సీఐ ఎస్ఐ కానిస్టేబుల్ లతో సమావేశాన్ని నిర్వహించారు. జడ్జీలు మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలకు విజయవంతం చేయుటలో పోలీస్ శాఖ, న్యాయవాదులు కీలకపాత్ర ఉంది అని తెలిపారు. కక్ష దారులతో న్యాయవాదులు రాజీకు వచ్చే కేసులను మాత్రమే చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా పోలీస్ అధికారులు కూడా తమ కక్ష దారులు లోకదాలతో పై అవగాహన కల్పించి విజయవంతం కావుటలో తమ వంతు కృషి ఎంతో అవసరమని తెలిపారు. కేవలం రాజీకు తగ్గ కేసులు మాత్రమే లోక్ అదాలత్ లో రావాలని, ఎక్సైజ్, బ్యాంకు, భార్యాభర్తల తగాదా, రహదారుల తగాదా, ప్రామిస్రీ నోట్ కేసులు లాంటివి రాజీకు తగ్గ కేసుల్లాగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణతో పాటు కమిటీ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, వివిధ పోలీస్ స్టేషన్లో సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్




**ధర్మవరం,జులై06.అక్షర టైమ్స్:-** పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 2026బి2027 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల విద్యార్థిని విద్యార్థుల కొరకై.. విద్యార్థులకు ప్రజాస్వామ్య విధానం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో మాక్ ఎలక్షన్స్ (ప్రత్యక్ష ఎన్నికలు) నిర్వహించారు. విద్యార్థులు స్కూల్ ప్యూపిల్ లీడర్,అసిస్టెంట్ స్కూల్ ప్యూపిల్ లీడర్, కల్చరల్ , స్పోర్ట్స్ కమిటీ పదవుల కోసం పోటీపడ్డారు. పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విధానాల పట్ల విద్యార్థుల ప్రాథమిక అడుగుల కోసం విద్యార్థులకు చిన్ననాటి నుండే ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కలిగించడం కోసం ఈ మాక్ ఎన్నికలు పాఠశాలలో నిర్వహించామని తెలిపారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శెట్టిపి పద్మ , డైరెక్టర్స్ శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి, శెట్టిపి హర్షిత్ ప్రణవ్ రెడ్డి, మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే శక్తి పెంపొందుతాయని తెలిపారు.కాకతీయ పాఠశాలలో జరిగిన ఈ మాక్ ఎలక్షన్స్ వల్ల పాఠశాల ప్రాంగణం ఎన్నికల హోరాహోరీనీ తలపించేలా ఓటర్లు, ఏజెంట్లు, బ్యాలెట్ బాక్సులు, ఓటింగ్ పోలింగ్ స్టేషన్, ఇలా ప్రతి అంశం వాస్తవ ఎన్నికలను నిర్వహించే విధానంలోనే తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థుల బృందమును ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

# రాజేంద్రనగర్ లో పర్యటించి అన్న క్యాంటీన్ ను పరిశీలించిన గుంతకల్ మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్,జూలై06.అక్షర టైమ్స్:-** ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం నందు గల మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి సోమవారం ఉదయం విస్తృత తనిఖీలు చేపట్టారు అలాగే శానిటరీ సిబ్బందితో కమిషనర్ లక్ష్మీదేవి అన్న క్యాంటీన్ భోజన నాణ్యతను పరిశీలించి అలాగే 14వ వార్డు రాజేంద్రనగర్ బూత్ నెంబర్ 91 వద్ద జరుగుతున్న ఓటర్ల జాబితాను ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ పక్రియను క్షేత్ర స్థాయి లో తనికి చేసి పలు సూచనలు చేశారు అనంతరం అలాగే డోర్ టు డోర్ చెత్త సేకరణ ను తీరును పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవితో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పామిడిలో జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనఖీ



**పామిడి,జూలై06.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని చంద్ర ఫర్టిలైజరు షాపును సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.సాలురెడ్డి అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. షాపులో యూరియా డిఏపి అమ్మకాలు జరుగుతున్నాయా లేదా అని స్టాక్ రిజిస్టర్లు, ఈ పాస్ మిషన్ ను, రైతుల నమోదు రిజిస్టర్ ఇన్వాయిస్ లను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. చిన్న చిన్న పొరపాట్లు తప్పులను గమనించి సరిదిద్దుకోవాల్సిందిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాలురెడ్డి, మండల వ్యవసాయాధికారి విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం దేవర రామ్మోహన్



**తాడిమర్రి,జూలై06.అక్షర టైమ్స్:-** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది, విద్యావేత్త డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా తాడిమర్రి మండలంలోని శివంపల్లి గ్రామంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు దేవర రామ్మోహన్ మాట్లాడుతూ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయత కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. దేశం కోసం చేసిన ఆయన త్యాగాలు, దేశభక్తి భావన ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశ సమగ్రత, సార్వభౌమత్వం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలే పరమావధిగా భావించి పనిచేసిన మహనీయుడిగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీని ఎప్పటికీ గుర్తుంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు ఆర్వేటి గంగాధర్, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళులర్పించారు.

# ఎన్డీఏ కార్యాలయంలో డా" శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**డా"శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఘన నివాళులర్పణ**

**జమ్మూ-కాశ్మీర్ సంపూర్ణ విలీనానికి డా"శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం చిరస్మరణీయం**

**'ఒకే దేశం - ఒకే రాజ్యాంగం' అనే మహోన్నత భావనకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు డా"శ్యామా ప్రసాద్ ముఖర్జీ**

**దేశం ముందు - పదవులు తర్వాత అనే ఆదర్శానికి ప్రతిరూపం డా"శ్యామా ప్రసాద్ ముఖర్జీ: మంత్రి సత్యకుమార్ యాదవ్**





**ధర్మవరం,జూలై06.అక్షర టైమ్స్:-** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది, విద్యావేత్త, దార్శనిక నాయకుడు డా" శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సోమవారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డా"శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయుడని కొనియాడారు. దేశ సమైక్యత, జాతీయ సమగ్రత, భారతీయ సంస్కృతి పరిరక్షణ కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి అత్యంత పిన్న వయస్కుడైన వైస్ ఛాన్సలర్గా సేవలందించిన ఆయన, స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వహించినప్పటికీ, దేశ ప్రయోజనాల విషయంలో రాజీ పడకుండా తన పదవికి సైతం రాజీనామా చేశారని గుర్తుచేశారు. దేశంలో జాతీయవాద రాజకీయాలకు బలమైన పునాది వేయాలనే సంకల్పంతో భారతీయ జనసంఘ్ను స్థాపించిన మహోన్నత నాయకుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని మంత్రి అన్నారు. వ్యక్తిగత పదవులు, అధికారాల కంటే దేశ ప్రయోజనాలకే ఆయన అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. జమ్మూ-కాశ్మీర్కు ప్రత్యేక హోదా కల్పించిన వ్యవస్థను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని, "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, రెండు ప్రధానులు ఉండకూడదు" అనే ఆయన నినాదం భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. దేశ సమగ్రత కోసం ఉద్యమిస్తూ జమ్మూ-కాశ్మీర్లో అరెస్టుకు గురై, నిర్బంధంలోనే ప్రాణాలు కోల్పోయిన మహాత్యాగి డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. డా"శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న బలమైన, సమైక్య భారత నిర్మాణ దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని మంత్రి తెలిపారు. జాతీయ సమైక్యత, సుశాసనం, అభివృద్ధి లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రతి బీజేపీ కార్యకర్త ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ పదాధికారులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారికి ఘన నివాళులర్పించారు.

# గుంతకల్లు మస్తాన్ వలి దర్గా డెవలప్మెంట్ విషయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడిన దాంట్లో ఏమాత్రం తప్పులేదు

**గుంతకల్,జూలై06.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణంలోని మస్తాన్ వల్లి దర్గా విషయంలో మాట్లాడిన దాంట్లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఏమాత్రం తప్పులేదు అంటున్నా వాక్ బోర్డ్ వారు ప్రతి సంవత్సరం హుండీ లెక్కింపు డబ్బులు లక్షల్లో తీసుకుని దర్గాను ఏమాత్రం డెవలప్ మెంట్ చేయకుండా మరియు పట్టించుకోకుండా కాలయాపన చేయుచున్నారని,గుంతకల్లు మస్తాన్ వలీ దర్గా దర్శించుకోవడానికి ఆంధ్ర మరియు కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే భక్తాదులు చాలా ఇబ్బందులు పడుతున్నారని సదరు విషయంపై గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం భక్తాదులకు ఉండటానికి సౌకర్యాలు కల్పించుటకు దర్గా డెవలప్మెంట్ చేయిస్తానని పట్టణ ప్రజలకు మాటిచ్చి ముందడుగు వేశారని ఈనెల అనగా 04-07-26 శనివారం హుండీ లెక్కింపు ఉందని వాక్ బోర్డ్ వారు హుండీ లెక్కింపు అయిన తర్వాత డబ్బులు తీసుకుని వెళ్తారని ఉద్దేశంతో సదరు వ్యక్తి ఫోన్లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో మాట్లాడటం జరిగిందని కొంతమంది వ్యక్తులు నేను మస్తాన్ వలి దర్గా డెవలప్మెంట్ చేస్తుంటే కొంతమంది వ్యక్తులు నాపైన ఓర్చుకొని లేక పోతున్నారు లేనిపోని నిందలు మాటలు అంటున్నారు కానీ నేను మాత్రం మస్తాన్ వలి దర్గా మాత్రం డెవలప్మెంట్ చేసి తీరుతానని అంటున్న గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇంతవరకు గుంతకల్లు నియోజకవర్గంలో ఏ రాజకీయ నాయకులు దర్గా డెవలప్మెంట్ విషయంలో ముందుకు వచ్చి హామీ ఇవ్వలేదు కానీ గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్ముసూరు జయరాం మాత్రం మస్తాన్ వలి దర్గా డెవలప్మెంట్ చేయించి భక్తులకు మంచి సదుపాయం కల్పించే



ఉద్దేశంతో మాట్లాడినందుకు గుంతకల్లు ప్రజలు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని మస్తాన్ వలి భక్తులు ప్రజలు అభినందిస్తున్నారన్నారు.

# 14న కలెక్టరేట్ పికెటింగ్ విజయవంతం చేయండి

**ప్రభుత్వ హామీల అమలులో తీవ్ర నిర్లక్ష్యం**

**12వ పీఆర్సీ, ఐఆర్, డీఏలు, బకాయిలపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం**

**ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లు రఘునాథరెడ్డి**



**కదిరి,జూలై06.అక్షర టైమ్స్:-** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జూలై 14న కడప కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న పికెటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లు రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు శ్రీసత్యసాయి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి అధ్యక్షతన అనంతపురంలోని ఎన్జీవో హోమ్లో సోమవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా ఇన్చార్జిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.అధికారంలోకి వచ్చిన వెంటనే 12వ పీఆర్సీ అమలు, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించడం, పెండింగ్ డీఏలను విడుదల చేయడం, గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా.. రెండేళ్లు పూర్తవుతున్నా వాటిలో ఏ ఒక్కదానిపైనా ప్రభుత్వం ముందడుగు వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ నాలుగు డీఏలు పెండింగ్లో ఉండగా, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రూ.20 వేల కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు.ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన హెల్త్ కార్డులు ఆచరణలో పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలంటే లక్షల రూపాయలు సొంతంగా వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ప్రభుత్వం అందించిన హెల్త్ కార్డులు ఉపయోగపడకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఇకపై సహించేది లేదని, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో సెలవులు తీసుకుని జూలై 14న కడప కలెక్టరేట్ వద్ద నిర్వహించే పికెటింగ్ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఫ్యాప్టో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ లాజాంతో పాటు శ్రీనివాసులు, షమీ ఉల్లా, సురేంద్ర, మోహన్రెడ్డి, రాజశేఖర్, రామ్మోహన్, జవహర్, జాఫర్ హుస్సేన్, రవి నాయక్, ఆంజనేయులు, తాహిర్, రవివర్ధన్రెడ్డి, సునీల్కుమార్, మధుసూదన్, భార్గవ్, అనిల్, సుధాకర్, సంతోష్, రమణారెడ్డి, తిరుపాల్ నాయక్, భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మలబద్ధకం సమస్యా? పెరుగుతో ఈ పదార్థాలను కలిపి తినండి..!



మలబద్ధకం సమస్య తీవ్రమైతే సర్వరోగాలకూ కారణమవుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లకుండా అలాగే ఉండిపోవడమే ఇందుకు కారణం. ఈ సమస్యను సహజంగా తగ్గించుకునేందుకు ఒక చక్కటి మార్గం ఉంది. రోజూ క్రమం తప్పకుండా పెరుగును ఈ పదార్థాలతో కలిపి తింటే జీర్ణక్రియ సవ్యంగా సాగి మలబద్ధకం సమస్య తొలగిపోతుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఈ రోజుల్లో చాలా మంది మలబద్ధకంతో బాధపడుతున్నారు. అలాంటి వారు ఈ సమస్య గురించి ఎవరికైనా చెప్పుకోవాలన్నా సిగ్గుపడతారు. ఒక వ్యక్తికి మలబద్ధకం ఉన్నప్పుడు అతడి దృష్టి నిరంతరం కడుపుపై ఉంటుంది. ఇది రోజువారీ పనులలో ఇబ్బందిని కలిగిస్తుంది. చాలా బాధాకరంగా ఉంటుంది. మలబద్ధకం వల్ల అపానవాయువు, నొప్పి, అసౌకర్యం కలుగుతుంది. అందుకే ఇలాంటి వ్యక్తులు ఏకాగ్రతతో పనిచేయలేరు. ఈ సమస్యతో బాధపడుతున్న వ్యక్తులు బాత్రూంకు వెళితే గంటల తరబడి కూర్చున్నా శరీరం తేలికగా అనిపించదు. తరచుగా కడుపు నొప్పి, గ్యాస్, తలనొప్పి వంటి సమస్యలు మొదలవుతాయి. అటువంటి పరిస్థితిలో, వారు కొన్ని మందుల సహాయం తీసుకోవడానికి ప్రయత్నిస్తారు. కానీ, మీరు కొన్ని జాగ్రత్తలు తీసుకొని..ఈ ఇంటి నివారణలను పాటిస్తే మలబద్ధకం సమస్య నుండి బయటపడవచ్చు. ముఖ్యంగా, ఇంట్లో ఉండే కొన్ని ఆహార పదార్థాలు ఈ సమస్యను పూర్తిగా తొలగించగలవు. దీని కోసం, డైటీషియన్లు ఒక చిట్కాను సూచిస్తున్నారు. మీరు కొన్ని పద్ధతుల్లో పెరుగు సేవిస్తేఈ సమస్య నుండి బయటపడవచ్చు.

**పెరుగును ఇలా తినండి**

తక్కువ ఫైబర్ ఉన్న ఆహార పదార్థాలు తినడం, శారీరక శ్రమ లేకపోవడం, తరచుగా ప్రయాణాలు చేయడం, ఒత్తిడి, కొన్ని సమస్యలకు మందులు అధికంగా తీసుకోవడం, జీర్ణవ్యవస్థ సమస్యలు, థైరాయిడ్ సమస్యలు, నాడీ సంబంధిత సమస్యల వల్ల మలబద్ధకం సంభవించవచ్చు. అటువంటి పరిస్థితిలో, ఈ సమస్యను తగ్గించుకోవడానికి, రోజుకు కచ్చితంగా 100 గ్రాముల తాజా పెరుగు తీసుకోవాలి. దానికి ఒక టీస్పూన్ అవిసె గింజలు లేదా అవిసె గింజల పొడి వేసి బాగా కలిపిన తర్వాత.. ఉదయం ఖాళీ కడుపుతో లేదా రాత్రి భోజనం తర్వాత తీసుకోండి. ఇది కొన్ని రోజుల్లో ఈ సమస్య నుంచి బయటపడటానికి మీకు సహాయపడుతుంది.పెరుగు ఒక ప్రోబయోటిక్ ఆహారం. ఇందులో మన కడుపును ఆరోగ్యంగా ఉంచే బ్యాక్టీరియా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ, ప్రేగు కదలిక మెరుగుపడుతుంది. పెరుగులో కాల్షియం, భాస్వరం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తాయి. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా చేస్తాయి. మలబద్ధకం, ఇతర జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. దీనితో పాటు, ఇందులో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. వ్యాధులతో పోరాడుతుంది. ఇందులోని తక్కువ కేలరీలు శరీర బరువును నియంత్రణలో ఉంచుతాయి. పెరుగులో ప్రోటీన్ ఉంటుంది. ఇది బరువును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె సంబంధిత సమస్యలను నివారిస్తుంది. అవిసె గింజల్లో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. అవి మలాన్ని మృదువుగా చేసి కడుపును శుభ్రపరుస్తాయి. వాటిలో ఉండే ఫైబర్ మలబద్ధకం నుంచి ఉపశమనం పొందడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫైబర్ కడుపు నిండుగా ఉంచడంలో, బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, వాటిలో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లం గుండె సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. అవిసె గింజల వినియోగం చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, అవిసె గింజల వినియోగం కొన్ని రకాల క్యాన్సర్లను నివారించవచ్చు.

**జీవనశైలిలో కింది మార్పులు చేసుకోవడం కూడా ముఖ్యం**

పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, బీన్స్, పప్పుధాన్యాలు వంటి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తినడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది.

రోజూ తగినంత నీరు తాగండి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.


ఒత్తిడిని నియంత్రించుకోవాలి.

# బాధ్యతలు స్వీకరించిన సీఐ



**పెద్దవడుగూరు,జులై06.అక్షర టైమ్స్:-** పెద్దవడుగూరు సీఐగా నరేంద్ర రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ రామసుబ్బయ్య అనంతపురం జిల్లా కేంద్రానికి పంపడంతో ఆ స్థానంలో నరేంద్ర రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా స ర్కిల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన బాధ్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అ క్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది అభినందనలు తెలిపారు.

# మరణం లేని మహనీయుడు వైయస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పిస్తాం తరలి రండి



**పామిడి/గార్లదిన్నె,జూలై06.అక్షర టైమ్స్:-** గార్లదిన్నె మండల కేంద్రంలోని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద 8వ తేదీ బుధవారం ఆయన 77వ. జయంతి సందర్భంగా నివాళు లర్పించే కార్యక్రమానికి మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆ పార్టీ జిల్లా రైతు విభాగ అధ్యక్షులు వై నారాయణరెడ్డి, మండల కన్వీనర్ ఎల్లారెడ్డి సోమవారం పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఓబిరెడ్డి, సూకిరెడ్డి షారోన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చింతచిగురు - చింత చెదురు



దింత్రిణి పల్లవోత్కరముంగూడ,బొరంటి..." వానాకాలపు సొగసును, ముసురుబడిన గగనాన్ని, రైతుల సహజ జీవనాన్ని రాజకవి రాయలవారు ఆముక్తమాల్యదలో ఇలా వర్ణించారు. గురుగు, చెంచలి, తుమ్మి, తమిరిశ, చింతచిగురుతో కూడిన ఐదాకుల కూర గురించి ఇందులో చెప్పారు. వీటిలో చింతచిగురు రుతుచక్రాన్ని అనుసరించే ఆహార సాంప్రదాయంలో భాగం! తలచుకోగానే నోట్లో నీళ్లూరుతాయి కాబట్టి 'చింత' అన్నారు!

"తింత్రిణీ పల్లవయుక్తమౌ నుడుకు బచ్చలి శాకము జొన్నకూటితో మెల్లన యొక్కముద్ద దిగమింగుమ నీ పసకాననయ్యెడిన్" అని శ్రీనాథుడు జొన్నకూటి మీద అక్కసు వెళ్ల బోశాడు. నిజానికి జొన్నన్నం, జొన్న రొట్టెల్లోకి చింతచిగురు బచ్చలి పప్పు మంచి జోడీ! "చింతచెట్టు చిగురుచూడు ... చిన్నదాని పొగరుచూడు.." అంటూ ఆరుద్ర రాసిన సినిమా పాట నేటికీ ప్రసిద్ధి! చింతచెట్టు రోడ్డు పక్కన పెరిగే మహా వృక్షమే అయినా, దాని పైకి ఎక్కి చిగురు కోయటమే పెద్ద పని. అందుకే ఇంత ఖరీదు! చింతచిగురు అమ్మే స్త్రీ కుమారుణ్ణి పొట్టన పెట్టుకున్న తన కొడుకుకి విష్ణుకుండిన ప్రభువు మాధవవర్మ శిక్ష విధించాడు. ఆ ధర్మనిర్ణయంతో బెజవాడ మీద బంగారు వర్షం కురిపించి దుర్గమ్మ కనకదుర్గమ్మ అయ్యిందని ఐతిహ్యం! చింతచిగురు అమ్మకం తెలుగునాట అనాదిగా ఉన్నదనే చారిత్రక సత్యాన్ని ఈ కథ చాటుతోంది! గాత్రశుద్ధికి, గొంతునొప్పులకు, చింతచిగురు ఉపయోగకారి! అక్బరు ఆస్థాన గాయకుడు తాన్సేన్ సమాధిని గ్వాలియర్లో ఓ చింతచెట్టు నీడన నిర్మించారు. చింతచిగురు పప్పు, చింత చిగురు పచ్చడి, గోంగూర లాగానే నిల్వపచ్చడి ఇవన్నీ తెలుగు వంటకాలే! చింతచిగురు వగరుగా కొద్దిగా పుల్లగా ఉంటుంది. వేసవి కాలంలో దొరుకుతుంది.